# కొత్త మలుపు ★

రచన :
" శ్రీకేశ్ "

"ఏమండి... కొంతసేపు నాతో అలా ఒంటరిగా వస్తారా" అన్న నవీన పలుకులకు ఉలిక్కిపడి చూసాడు ప్రభు

ఆశ్చర్యంతో నోరెళ్ల బెట్టారు పెళ్ళి పెద్దలు.

ప్రభు లేచి నవీనను అనుసరించాడు.

"ఏమో బాబు ఈనాటి పిల్లలు మరీ ఇదైపోతున్నారు. పెళ్ళి పెద్దలము ఇక్కడున్నామో-మన ముందర సిగ్గన్న లేకుండ పెళ్ళి కాకముందే ఆజ్ఞలు జారీ చేస్తున్నారు. మా కాలంలో ఇవన్నెక్కడివి? కనీసం పెళ్ళి కొడుకు మొహాన్నన్న సరిగ్గా చూసే వాళ్ళము కాదు". అని అంటున్న పెళ్ళి వాళ్ళ మాటలు పట్టించుకోకుండ ముందుకు అడుగులేస్తుంది నవీన.

ఆమెను అనుసరిస్తున్నాడు ప్రభు.

"అలా పార్కులోకి వెళ్దామాండి"

ఏదో ఆలోచిస్తున్న ప్రభు ఆమె మాటలకు ఉలిక్కిపడి "అలాగే" అని అన్నాడు.

పార్కులోకి వెళ్ళి కూర్చున్నారు.

కొంతసేపు నిశ్శబ్దత ఆవరించింది వారిరువురి మధ్యలో. ప్రభు గడ్డి పరకలు తెంపుతున్నాడు.

"ప్రభుగారు! మీరేమి పని చేస్తున్నారు" తనే ప్రారంభించింది, తను మాట్లాడేవానికి నాందిగా.

"బేంకులో క్యాషియర్ గా చేస్తున్నాను"

"ఎంత జీతం" మళ్ళీ ప్రశ్నించింది నవీన.

"తొమ్మిదివందలవరకు వస్తుంది.

"నేనంటే మీకు ఇష్టమేనా"

నవీన ప్రశ్నకు ఏమి సమాధానము చెప్పాలో తోచక కొంతసేపు ఆలోచించి "ఇష్టమే" అని చిన్నగా అన్నాడు ప్రభు.

"నేనిష్టమైనపుడు కట్నం ఎందుకు తీసుకుంటారు?" అంటు సూటిగ ప్రశ్నించింది.

"మా అమ్మ నాన్న తృప్తి కొరకు" కొంత సిగ్గుతో అన్నాడు ప్రభు.

"అంటే మీ అమ్మనాన్నల కొరకే నన్ను పెళ్ళి చేసుకుంటారా? మీ అమ్మ వద్దంటే మానేస్తారా"

"అబ్బే అలా ఎందుకు చేస్తాను" అంటు ఇబ్బందిగా చూసాడు ప్రభు.

"చూడు ప్రభుగారు, నేను బి. ఏ. చదివాను. నాకు నేనుగా ఆలోచించుకోగలను. అలాగే మీరు మగవారు, చదువుకున్న వారు, ఉద్యోగస్తులు. మీరు మీ అభిప్రాయాలననుసరించి నడుచుకోలేరా? పాత సాంప్రదాయాల వలను ఛేదించలేరా? మీకంటు ఓ అభిప్రాయాన్ని, ఆశయాన్ని ఏర్పరచుకోలేరా? కేవలం అమ్మ నాన్నల కొరకే కట్నం తీసుకుంటున్నాను అనే మన స్తత్వం మారదా? మా పరిస్థితి అంతంతమాత్రమే. ప్రతి లేని తండ్రి అనుభవించేదే మా నాన్న అనుభవిస్తున్నాడు. ఇది ఇంతేనా. చదువుకున్న మనమే ఏమి చేయలేమా? చెప్పండి"

"నవీనగారు, మీరు చెప్పింది నిజమే. కాదనను. అయిన మా వాళ్ళకు తృప్తిని చేకూర్చడం నా బాధ్యత కాదంటారా?"

"అఫ్‌కోర్స్. ఆ బాధ్యతతో పాటు కట్నాలుగా లంచాలు తీసుకోవద్దనే విషయం తెలియదా? పరిస్థితులను అర్థం చేసుకుని ఏకూడిక అవగానం పెంపొందించుకుని మి వ్యక్తిత్వాన్ని నిలుపుకోలేరా?"

"నిజమే. కాదనను కాని మీ జాతికి సంబందించిదే మా అమ్మ, అలాంటపుడు మీ జాతే మిమ్ములను ఇబ్బంది పెడుతుంటే తప్పంత మాపైన రుద్దడం భావ్యం కాదేమో..."

"కాదనను అయినంత మాత్రన అంతా మీ అమ్మ గారిదే తప్పని అనను. వారికి తెలియదు తెలిసిన మనం కొంచెం తెలియచెప్పవలసిన బాధ్యత లేదా?"

"నేనొక్కన్ని అయినంత మాత్రాన సరిపోదు. కొందరికి కట్నం అనవసరంలేకున్న పరువు ప్రతిష్టల కొరకు తీసుకుంటారు"

"పరువు ప్రతిష్టల కొరకే కట్నం తీసుకుంటారా? అయితే కట్నం పరువు ప్రతిష్టలను పెంచుతుందా? నా

నడవడిక సరిగ్గా లేకుంటే రేపు మీ పరువు ప్రతిష్టలకు భంగం వాటిల్లదా?"


"పరువు కొరకు కాకున్నా నవీన గారు, మా అమ్మ నాన్నల తృప్తికొరకు మీరు కట్నం ఇయ్యలేకున్న నేను ఇస్తాను. మీరు ఆ డబ్బు మా వాళ్ళకివ్వండి"

"ఊఁ...అంటే మీరు మీ వ్యక్తిత్వాన్ని చంపుకుంటున్నారన్న మాట. దీనికి పరిష్కారం మీరన్న విధంగా చేస్తాము సరే, మరి నేను నా శీలం కోల్పోయాను. మీరడిగిన కట్నంతో పాటు నా శీలానికి ఖరీదు కట్టండి రెండు కలిసి ఇచ్చుకుంటాము" లేని నవ్వును పులుము కొని అన్నది నవీన.

"నా ఓపికను పరీక్షిస్తున్నారు. అసలు ఎవరైన శీలానికి ఖరీదు కడుతారా? అది పవిత్రమైనది" కోపంతో అన్నాడు ప్రభు.

"మగవారికి సహజమైన ఆధిక్యతతో ప్రదర్శించిన కోపం మీ జీవితాన్ని చాటిస్తుంది. ఒక శీలమే పవిత్రమైనది కాని పెళ్లి మాత్రం పవిత్రమైనది కాదు అంతేనా? అయినా మగవారు ఎందరితో తిరిగినా పవిత్రులు; మేము అపవిత్రులమా? ఇలా రాజుకో నీతి ప్రజలకో నీతి ఎవరు చెప్పారండి"

ఎల్లప్పుడూ...
"ఎమరాల్డ్" బనియన్లనే ఉపయోగించండి.





26, Stanes Rd., 4th St.,
TIRUPUR - 638602
Regd. No. 300188

"వేదాలు"

"ఆ వేదాలన్ని ఎవరు వ్రాసారు - మీ మగవారే. మీరు మీకనుకూలంగ వ్రాసుకున్నారు. మరి మేము మా కనుకూలంగ వాటిని త్రిప్పి వ్రాసుకుంటే"

"త్రిప్పొచ్చు కాని...కట్టుబాట్లు ఉంటేనే..."

పూర్తిగా అతని మాటను కాకముందే నవీన అందు



★

"జగమొండి"

చిత్రంలో

గీత - రాజకుమార్.

★

కని "ఆ కట్టుబాట్లు మీ జాతివారే ఏర్పరచినవి. స్వార్థంతో ప్రకృతి సహజమైన ఆధిక్యతతో, కుంచితత్వంతో ఏర్పరచుకున్న ఆ కట్టుబాట్లను త్రెంచేసి మీరు ప్రవిత్రులైతేనే మేము పెళ్ళి చేసుకుంటామని అంటే మీరేమి చేస్తారు ?"

"ప్రభుగారు మీరు చదువుకున్నారు. కాని సమాజిక స్వరూపంలో మీ మనస్సు, వ్యక్తిత్వం పరిపూర్ణత చెందలేదు. ఇంకా సనాతన ఆచారాలలో మీ తాత, ముత్తాతల తెగలోనే మీరున్నారు. సమానత్వం అని అంటు చదువుతున్నారే కాని ఆచరణలోకి పెట్టలేకపోతున్నారు. మార్పు రావాలి, మానసిక పరివర్తన చెందాలి అని అంటు కొంగ జపం చేస్తున్నారు. ఒక ఆడది బజారులో కాలుజారి పడితే ఆమెను చేబట్టేందుకు అందరు చేతులందిస్తారు. కాని జీవితంలో కాలుజారితే ఎవరూ అందుకోలేరు, అలాంటి నవీన సోదరులు, పురాతన సోదరుల తెగకు చెందినవారే మీరు. వివిధ స్వభాలతో, వైరుధ్యమున్న మనం కలువలేము. సనాతన సాంప్రదాయాల ప్రకారం పెళ్ళి చూపుల్లో ఆడదాన్ని మగవాడు అనేక కోణాల్లోంచి చూసి జడ్జ్ చేసేవాడు. అతని అడుగుల మడుగులొత్తాలనే తత్వంలో ఉండేవాడు. కాని నేడు సమాజం మారుతుంది. యువతులు అన్ని రంగాల్లో పురోగమిస్తున్నారు. ఆనాడు మీరు అర్హతను నిర్ణయించుతే నేడు నేనే అర్హతను నిర్ణయిస్తున్నాను. ఇదో క్రొత్త మలుపు. మీరు నాకు తగిన వారు కాదు... గుడ్ బై..." అంటు తన జీవిత భాగస్వామి కొరకు అన్వేషిస్తున్న దానిలా నడుస్తు వెళ్ళింది నవీన.

వెళ్తున్న నవీన వైపొకసారి చూసి, చూపులు క్రిందికి వాల్చి, వేరే దారివైపు అడుగులేసాడు ప్రభు.



## కాలచక్రం

***

నిన్నరోజు నేడురాదు
నేటిరోజు రేపురాదు
ఒకటి వెంట ఒకటి ఎపుడు
కదలిపోవు రోజురోజు.

నిన్నచేయు పనులుయున్న
నేడు చేయవచ్చునంచు
నేడుచేయు పనులుయున్న
రేపు చేయవచ్చు ననిన
నిన్నటిదియు, నేటిదియు
కలిసి మొత్తమంత యగును.

మోయలేని భారమయి
తలకు నెక్కునంతయును
తలనుయున్న బరువునంత
దింపనెంతో కష్టమగును.

నిన్నపనులు నిన్నజేసి
నేటిపనులు నేడుచేయ
ఎపటికపుడు చేయుటల్ల
పని ఎంతో సులభమగును.

కాలచక్ర మెపుడుకూడ
కదలుచుండు వడివడిగా
దానితోటి మానవుండు
నడువకున్న వెనుకనుండు.

వెనుకనున్న మనకోసము
కాలమెపుడు ఆగబోదు.

—శ్రీ ఆర్. వామనమూర్తి.

Edited and Published by A. N. Raghavachar, No. 10, Murugesa Mudali Street, Madras-600 001.
Printed by G. Kulasekaram at Giridhar Art Printers, 47 & 49, Badrian Street, Madras-600 001.